నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
06 సెప్టెంబరు
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు


వ్యవసాయక జిల్లాగా పేరుగాంచిన గుంటూరు జిల్లాలో నకిలీ, డూప్లికేట్ పురుగుమందుల వ్యాపారం రాజ్యమేలుతుంది. ప్రతి ఏటా నకిలీ ఇప్పుడు మందులు, వయోస్ టిమ్ములేట్లను పెద్ద ఎత్తున విజిలెన్స్ అధికారులు పట్టుకున్నా వ్యవసాయ శాఖ అధికారులు నీరు గార్చేస్తున్నారు. ప్రతి ఏటా జిల్లాలో నకిలీ పురుగు మందులు గుట్టలు గుట్టలుగా గుంటూరులో తయారవుతున్నా వ్యవసాయ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొంతమంది అధికారులు నకిలీలతో చేతులు కలిపి కేసుల నుండి బయటపడే మార్గాలను సూచిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు దాడులు చేసి పట్టుకుని కేసులు నమోదు చేస్తు న్నా వాటిని సరైన పద్ధతిలో ముందుకు తీసుకెళ్లి అక్రమ వ్యాపారులకు శిక్షలు వేయించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నట్టు తెలుస్తోంది..



# నకిలీ పురుగు మందులకు రాజధానిగా గుంటూరు



## నంద్యాల నుంచి బళ్లారి వరకు విస్తరిస్తున్న గుంటూరు నకిలీ మందులు




- నకిలీల లీలలు ఇలా..
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- వ్యవసాయ శాఖ కను సన్నల్లోనే జరుగుతోందా..?
- అధికారుల పాపం రైతులకు శాపం
- నకిలీ మందులు విస్తరిస్తుంది ఇలా..

**ఉమ్మడి గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు జిల్లా అన్నిరకాల వస్తువుల నకిలీలకు, కల్తీలకు అడ్డాగా మారిందా..? ఇక వ్యవసాయ రంగానికి సంబంధించైతే నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, బయోలు ఇలా కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుగా విచ్చలవిడి తయారీతో వీటికి రాజధానిలా గుంటూరు జిల్లా తయారైంది. అందుకు నిదర్శనమే ఈ మధ్యకాలంలో ఇక్కడ వెలుగు చూస్తున్న డూప్లికేట్ అగ్రికల్చర్ ప్రొడక్ట్స్. గత యేడాది జిల్లాలో నకిలీ పురుగు మందులను పెద్ద ఎత్తున రంగంలోకి దించిన వ్యాపారులు అక్రమార్గంలో కుబేరులుగా మారుతున్నారు.. ఇక్కడ కొంతమంది వ్యాపారులు

మిగతా 3లో..

## విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా సూర్య శ్రావణ్ కుమార్ నియామకం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా గురువారం డి.సూర్య శ్రావణ కుమార్. నియమితుల య్యారు. ఆయన వెంటనే బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న పలు అధికారులు, సిబ్బంది. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు...

## టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ ఆరెస్ట్



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో బుధవారం రాత్రి ఎ 80 గా బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్, ఎ 87 విజయవాడ కంద్రిక కు చెందిన వైకాపా నేత విజయవాడ డిప్యూటీ మేయర్ భర్త ఆవుతూ శ్రీనివాసరెడ్డి లను మంగళగిరి రూరల్ పోలీసులు ఆరెస్ట్ చేశారు. మంగళ గిరి కోర్టులో గురువారం సాయంత్రం హాజరు పరుచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. ఇరువురిని గుంటూరు జైలుకు పోలీసులు తరలించారు. టిడిపి కేంద్ర కార్యాల యంపై 19.10. 2021న సాయంత్రం 5 గంటల సమ యంలో వైసిపి కి చెందిన సుమారు రెండు వందల మంది కర్రలు , రాడ్లు, తో మూకుమ్మడి దాడి చేశారు. ఈ ఘటనపై టిడిపి కార్యా లయ ఉద్యోగి పెండెం సాయి బ్రదినాద్ ఫిర్యాదు చేయగా, అప్పటి మంగళగిరి రూరల్ ఎస్ ఐ సుంకర లోకేష్ ఎఫ్ ఐ ఆర్ నెం.650 /2021 గకేసు నమోదు చేశారు. 167 సీఆర్పీసీ కింద్ర 147, 148, 323, 324.326, 307, 380, 427, 450, 452, 506 రెడ్ విత్ నోటీస్. 109,120–బి, 149 ఐపిసి సెక్షన్లు నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 21 మందిని ఆరెస్ట్ చేయగా వీరిద్దరితో కలిపి 23 మందిని ఆరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మిగిలిన వారికి బెయిల్ మంజూరు కాగా, 9 మంది రిమాండ్లో ఉన్నారు. బుధవారం సాయంత్రం కంద్రిక నివాసంలో ఆవుతూ శ్రీనివాసరెడ్డిని మంగళగిరి రూరల్ సిఐ వై శ్రీనివాసరావు ఆదుపులోకి తీసుకుని ఆరెస్ట్ చేశారు. మంగళగిరి స్టేషన్ కు తరలించారు.

## వరద ముంపు బాధితులను ఆదుకుంటాం

- గుంటూరు జిల్లా కలెక్టర్ వెల్లడి
- పలు ప్రాంతాలు పరిశీలన



**గుంటూరు జిల్లా మేడి దినపత్రిక సూర్య బ్యూరో :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో ముంపుకు గురైన ప్రాంతాలలోని ప్రజలను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ పేర్కొన్నారు. గురువారం తుళ్ళూరు మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ , గుంటూరు ఆర్ డి ఓ పి. శ్రీకర్ లతో కలసి పరిశీలించారు. రాయపూడి గ్రామంలోని మత్స్యకార కాలనీలోని వరద బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కేజీ ల బియ్యం , ఒక కేజి కందిపప్పు , ఒక కేజి చక్కెర , ఒక కేజి బంగాళాదుంప , ఒక కేజి పామోలిన్ ఆయిల్ , ఇక కేజి ఉల్లిపాయలు కిట్ లను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పంపిణీ చేశారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని వారికి భరోసా కల్పించారు. గ్రామవాసులు తెలిపినట్లు రోడ్లు , కాలువలు , మంచినీటి సరఫరా, అంగన్ వాడీ కేంద్రం వంటి సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. వరదల్లో చిక్కుకున్న గ్రామ ప్రజలను ఎంతో సాహసంతో సురక్షిత ప్రాంతాలకు బోటు ద్వారా తరలించిన అర్ధాని బ్రహ్మయ్య , బెమ్మడి సత్తిబాను , ధర్మాడి ఏసుబాబు లను శాలువలతో సత్కరించి పారితోషికం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

మిగతా 3లో..

## వరద బాధితుల సహాయార్థం 40 వేల వాటర్ ప్యాకెట్లు పంపిణీ..



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని కంఠం రాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నుండి వరద బాధితుల సహాయార్థం 40 వేల వాటర్ ప్యాకెట్లను గురువారం పంపిణీ చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి డిసి హెచ్ రెడ్డి తెలిపారు.

## ఐషు క్లబ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్త దాన శిబిరం




**మేడికొండూరు మేజర్ న్యూస్:** మేడికొండూరు మండల పేరేచర్ల గ్రామం జంక్షన్ లో ఉపాధ్యాయ దినోత్సవం మరియు మదర్ థెరీసా వర్ధంతి ని పురస్కరించుకుని ఐషు క్లబ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.స్థానిక నాయకులు యువకులు, మీడియా ప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు.రెడ్ క్రాస్ గుంటూరు శాఖ వారు తమ వైద్య బృందం తో నుండి రక్త సేకరణ చేశారు.ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకురాలు షేక్ ఆషా భీ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానం తో సమానమని ఎదుటివారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని తెలిపారు ఈ సందర్భంగా రెడ్ క్రాస్ వారికి పాల్గొన్న రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇటువంటి మంచి సేవా కార్యక్రమం నిర్వహించడం పై స్థానికులు క్లబ్ వారిని ప్రశంసించారు.

## వరద సహాయక చర్యల్లో శాసన సభ్యులు శ్రావణ్ కుమార్



**తుళ్లూరు మేజర్ న్యూస్** గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తో కలసి తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు గురువారం వరుసగా 5వ రోజు వరద బాధితులకు నిత్యవసర సరుకులను అందజేశా రు .రాయపూడి ఫిషర్ మెన్ కాలనీ కు చెందిన 130 కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఒక్కో కుటుంబానికి 50కేజీల బియ్యం, 1కేజీ కందిపప్పు, పామాయిల్ ఉల్లిపాయలు, బంగాళ దుంపలు, పంచదార మొదలగు నిత్యావసర సరుకులను కలెక్టర్ నాగలక్ష్మి తో కలసి బాధిత కుటుంబ లకు అందజేశారు.అనంతరం పెదలంక గ్రామానికి ఐదవ రోజు వరద సహాయక చర్యల్లో ఎమ్మెల్యే గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తో కలసి వరద బాధితుల ను పరామర్శించారు .రాయపూడి ఫిషర్ మెన్ కాలనీ కు చెందిన 130 కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఒక్కో కుటుంబానికి 50కేజీల బియ్యం, 1కేజీ కందిపప్పు, పాం ఆయిల్, ఉల్లిపాయలు, బంగాళ దుంపలు, పంచదార మొదలగు నిత్యావసర సరుకులను కలెక్టర్ తో కలసి బాధితులకు అందజేసిన శ్రావణ్ కుమార్ .అనంతరం పెదలంక గ్రామానికి బోట్ లో వెళ్లి, వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.,జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం వచ్చేలా చూస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు .బోట్ లో వెళ్లి, వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.,జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం వచ్చేలా చూస్తామని గ్రామస్తులకు తెలిపారు .

## మట్టి వినాయకుని,ప్రతిమలు ఉచిత పంపిణీ.



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి బ్రాహ్మణ పరిషత్ కార్యాలయం నందు, వినాయక చవితి పండుగ సందర్భంగా, పర్యావరణ పరి రక్షణ కొరకు తెనాలి బ్రాహ్మణ పరిషత్ వారు,6-9-24,శుక్రవారం ఉదయం 10 గం.ఎ మట్టి వినాయక ప్రతిమను ఉచితముగా అందించదలిచారు. కావున పట్టణ ప్రజలందరూ వచ్చి ఈ మట్టి వినాయక ప్రతిమను తీసుకుని వెళ్లవలసిందిగా తెలియజేశారు, మరియు ఈ సమావేశంలో భవిష్యత్ లో బ్రాహ్మణ పరిషత్ వారు చేయబోయి కార్యక్రమంలో కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు కోట పార్థసారధి,ఉపాధ్యక్షులు, కాజా శ్రీనివాసరావు, పులిపాక లక్ష్మణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి, మన్నవ మురళీధర్,గడియారం శివకుమార్. కోశాధికారి రామరాజు గద్ద రామచంద్ర మూర్తి( రాంబాబు,) సభ్యులు కొండపి శ్రీనివాసరావు, ప్రవీణ్, మౌనిక, సరళ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారై కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**మేడికొండూరు మేజర్ న్యూస్:** మేడికొండూరు సమీపాలని ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త వికాస్ సంస్థల మాజీ డైరెక్టర్ శ్రీ పర్వతనేని సుఖ్దేవ్ గారు విచ్చేసి ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతూ గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైసే గురవే నమః అనే శ్లోకంతో అర్థాన్ని వివరిస్తూ గురువు అనే మహా ఋషి అక్షర కార్మికుడని అమ్మానాన్నల తర్వాతి స్థానం గురువుకే ఉంటుందని తల్లి మొదట గురువు అయితే లోకంలో రెండో గురువు ఉపాధ్యాయుడు అని తెలుపుతూ గురువు యొక్క గౌరవాన్ని చాటి చెప్పిన దేశ రెండో రాష్ట్రపతి మేధావి విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జన్మదిన గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కోట శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడిని విద్యార్థుల గుండెల్లో స్థానం ఉంటుందని గురువు కృషి వెలకట్టలేనిదని ఎంతటి వ్యాపారవేత్త అయిన శాస్త్రవేత్త అయిన గురువు ద్వారానే ఆ స్థితికి వెళతారని ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు అవసరం ఎంతో ఉందని గురువు కృషి వెలకట్టలేని అటువంటి మహా గురువు సర్వేపల్లి రాధాకృష్ణ గారిని ఆయన పుట్టినరోజు టీచర్స్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. అలాగే కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పి తిలక్ బాబు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం కళాశాలలో ఉపాధ్యాయుల కృషిని వారి త్యాగాన్ని వారి కష్టాన్ని స్మరించుకుంటూ ఉపాధ్యాయ దినోత్సవం కళాశాలలో జరుపుకుంటున్నామని కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి రావు గారు సీతారామయ్య గారు రవికుమార్ గారు రెహమాన్ గారు కేఎస్ఆర్ గారు నాగేశ్వరావు గారు సౌజన్య మేడం వాదన భాదనేత్ర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు.

## ప్రజలకు కష్టం వస్తే సహించలేని వ్యక్తిత్వం ఎమ్మెల్యే భాష్యంది: డా" ఏలియా.



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** గత 30 సంవత్సరాలలో చూడని విధంగా పకృతి వైపరీత్యం బీభత్సం సృష్టించిన వెళ్ళ భారీ వర్షని సైతం లెక్కచేయకుండా పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రవీణ్ నియోజకవర్గంలో అలుపెరగకుండా తిరుగుతూ అధికారులను అప్రమత్తం చేస్తూ, నాయకులను ముందుకు నడిపిస్తూ నడిపిస్తున్నాడని తన ప్రజలకు కష్టం వస్తే సహించలేని వ్యక్తిగా భాష్యం ప్రజల్లో గుర్తుండిపోతాడని పల్నాడు జిల్లా క్రిస్టియన్ మైనార్టీ వింగ్ డాక్టర్ కె ఏలియా అన్నారు. గురువారం గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భాష్యం ప్రవీణ్ వరద బాధితులకు చేయూతనివ్వడానికి మీకు అండగా నేనున్నాను అంటూ వర్షంలో పడవలో సైతం ప్రయాణం చేసి అహోరాత్రులు నిద్ర లేకుండా శ్రమిస్తున్న విధానం రాష్ట్రమంతా చూస్తున్నారని డాక్టర్ ఏలియా కొనియాడారు. ప్రజలకు కష్టం వస్తే ఏమాత్రం సహించబోరని దగ్గరుండి బాగోగులను చూడటంలో వారి గురించి ఆలోచించడంలో ఎప్పుడు ముందుంటారని తెలియజేశారు. భయంకరమైన ఈ తుఫాను ప్రళయ బీభత్సానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయసును లెక్కచేయకుండా ఎమ్మెల్యేలను ఎప్పటికప్పుడు కలెక్టర్లను ఎస్పీలను సమీక్షిస్తూ రాష్ట్రాన్ని ప్రమాద స్థాయి నుండి తప్పించిన ఘనత బాబుకి దక్కుతుందన్నారు. ప్రజలందరూ ఎటువంటి ప్రాణాపాయం లేకుండా బయటపడాలని ప్రత్యేక ప్రార్థనలు చేశామని చేశామన్నారు.

## డా.నాయుడమ్మ స్మారక అవార్డు ప్రధానం



**తెనాలి మేజర్ న్యూస్ :** భారతదేశం గర్వించదగిన శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డు 2024ను నైవేలి లిగ్నేట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యమ్. ప్రసన్నకుమార్ ను ఎంపిక చేసినట్లుగా డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ యడ్లపాటి రఘునాథ్ బాబు తెలిపారు. పట్టణం లోని కుమార్ పంప్స్ సమావేశపు హాల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తమిళనాడులోని నైవేలి లిగ్నేట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రసన్నకుమార్ ను అవార్డు కమిటీ జ్యూరీ ఎంపిక చేసిందన్నారు. సెప్టెంబర్ 10న తెనాలిలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సాయంత్రం 4 గంటలకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని సి.యల్.ఆర్.ఐ. చెన్నై ప్రధాన సైంటిస్ట్ డాక్టర్ స్వర్ణ వి. కాంత్ పాల్గొంటున్నారని కమిటీ వైస్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ యలవర్తి నాయుడమ్మ పై జరిగిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు ఇవ్వబడతాయన్నారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ నాయుడమ్మతో గల అనుబంధాలను కొల్లి అరవింద్ ఘోష్ గుర్తుచేసుకోవడం జరిగింది.ఈ సమావేశంలో, డా. యలవర్తి నాయుడమ్మ స్మారక కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం ఆహార ప్యాకెట్లు పంపిణీ



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ వరద బాధితుల సహాయార్థం 1000 పైగా ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్, పంపించారు. ఈ కార్యక్రమనికి , మాజీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, మద్దిరాల మ్యాని హాజరై లోడ్ కు జండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా మ్యాని మాట్లాడుతూ ఈ వరద విపత్కర పరిస్థితుల్లో పార్లమెంటరీ క్రిస్టియన్ మైనార్టీ వింగ్ ముందుకొచ్చి విజయవాడకు ఆహారాన్ని పంపించడం ఎంతో అభినందయకమన్నారు. దీంతో కొంతమంది పేదల ఆకలి తీరి కడుపు నిండుతుంది అన్నారు.గుంటూరు పార్లమెంటరీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు, కారంగి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి, పి.యేసు ప్రసాద్ పసల సురేష్, యస్ యన్ యం ఇలాహి, యస్ బి కరీమూన్, ఆర్ బుజ్జి, కె చైతన్య కృష్ణ, షేక్ నాగూర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్థలంలో నిల్వ నీరు తొలగింపు:



**తెనాలి టౌన్ న్యూస్ :** తెనాలి మున్సిపాలిటీ పరిధి లోని 40వ వార్డులో గల ఖాళీ స్థలాల్లో, వర్షాలతో నిలిచిపోయిన నీటిని తొలగించేం దుకు కమిషనర్ బండి శేషన్న,జారీ చేసిన ఆదే శాలు అనుసరించి గురువారం ఇంచార్జి శాని టరీ ఇన్స్పెక్టర్, పర్యవేక్షణలో మురుగు నీటిని బయటకు తొలగించినారు అలాగే పట్టణంలో ప్రభుత్వ స్థలాల యందు ఎక్కడైనా నీటి నిల్వ లను డ్రెయిన్ లోకి పంపే ఏర్పాటు చేస్తామన్నారు.

## సహాయక చర్యల్లో భాగగంగా ట్రాక్టర్‌ను నడుపుతున్న కమీషనర్



**గుంటూరు సిటీ ( మేజర్ న్యూస్):** వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ముందుండి సిబ్బందిని నడిపిస్తున్న గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విజయవాడ లో వరద ప్రభావిత ప్రాంతాలను పూర్వస్థితికి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని గుంటూరు నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణల ఆదేశాల మేరకు విజయవాడలోని 62 వ డివిజన్ పైపుల రోడ్ లో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వరద ముంపుకు గురైన విజయవాడను పూర్వస్థితికి తెచ్చేందుకు ప్రత్యేక కార్మిక బృందాలతో కృషి చేస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలో కేటాయించిన అన్ని ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టి, ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహిస్తున్నామన్నారు. ప్రత్యేక పారిశుధ్య పనుల్లో 100 మంది పారిశుధ్య కార్మికులు, 4 మంది కమిషనర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పారిశుధ్య పనుల్లో భాగంగా వచ్చిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నామన్నారు. అతి త్వరలో తమకు కేటాయించిన ప్రాంతాన్ని సాదారణ స్థితికి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# విద్యార్థులతో మమతానుబంధం ఉండాలి

## విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

## విజ్ఞాన్ యూనివర్సిటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థులతో ఉపాధ్యాయులకు మమతానుబంధం ఉండాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, విజ్ఞాన్స్ జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా వారి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సమాజంలోనే అత్యున్నత వృత్తి ఉపాధ్యాయ వృత్తేనని పేర్కొన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుడి చేతుల్లో ఉందని, భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అతడిదేనని చెప్పారు. రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని




ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు క్రీడా కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన అధ్యాపక సిబ్బందికి బహుమతులను అందజేసారు. వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, ప్రిన్సిపల్ జే.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిబార్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సిబార్ దంత వైద్య కళాశాల, గుంటూరు నందు స్టూడెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. కళాశాల డీన్ డాఎంఎల్.కృష్ణ ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేస్తూ భవిష్యత్ తరాలను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రను వివరించారు. కళాశాల అభ్యున్నతికి ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. కళాశాల డైరెక్టర్ డాఎంకృష్ణ మోహన్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయులు బోధనతో పాటు విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. తదనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్.ఆర్.ఐ. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాఎం శివ ప్రబోధ్, ప్రసంగిస్తూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రను వివరించారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల సలహాలతో, సహాయ సహకారాలతో జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమములో కళాశాల డీన్ డా. ఎల్.కృష్ణ ప్రసాద్, కళాశాల డైరెక్టర్ డా. కృష్ణ మోహన్, గౌరవ అతిథి, జాతీయ దంత వైద్య



మండలి సభ్యురాలు డా. రేవతి, ప్రిన్సిపాల్ డా. వెంకట్ రమణారెడ్డి, వైస్ డీన్స్ డా. ఎమ్.ప్రకాష్, డా. బి.నగేష్, క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ డా. వై.సమత, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి భక్తులకు అన్న సంతర్పణ

**తెనాలి టౌన్ న్యూస్ :** స్థానిక నాజర్ పేట లోని, మహాలక్ష్మి(చెట్టు)గుడి వద్ద, 5-9-24,గురువారం శ్రీ మహాలక్ష్మమ్మ భక్త బృందం వారి ఆధ్వర్యంలో, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం, ఆఖరి శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమం, గత వారం నుండి కురిసే భారీ వర్షాల కారణంగా, ఈ రోజు నిర్వహించామని, కమిటీ నిర్వాహకులై న, నక్కా సాయినాథ్, నక్కా శంకర్, వెలక్కాయల హర్ష, యడ్లపల్లి పవన్, తిరుమలశెట్టి గోపి, తెలిపారు. ఈ అన్నదానం కార్యక్రమానికి, భక్తులు, మరియు 8,9 వార్డుల ప్రజలు విరివిగా పాల్గొన్నారు.



## కొలకలూరు దళితవాడలో వైద్య శిబిరం




**తెనాలి,మేజర్ న్యూస్:** రూరల్ మండలం కొలకలూరు గ్రామ దళితవాడలోని బైబిల్ మిషన్ చర్చి ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరం గురువారం ఏర్పాటు చేశారు.గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన దళితవాడలో డెంగి, టైఫాయిడ్,విష జ్వరాలతో బాధపడుతున్న పరిస్థితులను గమనించిన స్థానిక ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ జిల్లా కలెక్టర్ కు పరిస్థితులను చారవాణిలో వివరించారు.స్పందించిన జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి డాక్టర్ సుబ్బారావు పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోరు వెచ్చని నీటిని త్రాగాలని జ్వరం రెండు రోజులు మించితే కొలకలూరు వైద్యశాలలో చేసేటువంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. పిహెచ్ఎన్ లక్ష్మీప్రసన్న, సూపర్వైజర్ వెంకటరెడ్డి,హెచ్వి భాగ్యలక్ష్మీ,ఎంఎల్హెచ్వి శోభారాణి,ఏఎన్ఎం గజలక్ష్మీ, ఆర్.జ్యోతి, శ్రీనివాసరావు, ఆశ వర్కర్స్ పి.దేవి, కె.కవిత.వి.రాజకుమారి, టి.అరుణ,జి.విజయలక్ష్మీ,ఎం. విజయకుమారి పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

మీడియా వారితో మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 30 , 31 తేదీలలో పడిన వర్షాలు, వరదలకు గురైన పట్టణాలు , మండలాల్లో ప్రభుత్వం ప్రకటించిన రిలీఫ్ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వరదలకు లంక గ్రామాలు, నది తీరానికి ఆనుకొని వున్న గ్రామాలు ఎక్కువగా ప్రభావితం అవ్వడం జరిగిందిన్నారు. ఇవే కాకుండా కొల్లిపర మండలంలోని లంక గ్రామాలు , నదిని ఆనుకొని వున్న గ్రామాలు , తాడేపల్లి మండలంలోని మహానాడు లోని మూడు వేల ఇళ్లలోనికి వరద నీరు రావడం జరిగిందన్నారు . అలాగే గుంటూరు పట్టణం తూర్పు ఏరియాలోని కొన్ని కాలనీలలో , పెదకాకాని వద్ద హై వె నుండి , చెరువు నుండి ఇండ్లలోకి నీరు చేరిందన్నారు. ఇలా వరదలకు గురైన ప్రాంతాల నుండి 9 వేల కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందించేందుకు ఎన్యుమరేట్ చేయడం జరిగిందన్నారు. లంక గ్రామాల్లో ఇంకా నీరు ఎక్కువగా వున్నందున ఎన్యుమరేట్ కు ఇబ్బందిగా వుందన్నారు. తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కృష్ణా నదికి వచ్చిన వరద , మున్నేరు , బుడమేరు వరదల వలన కల్గిన నష్టానికి ప్రభుత్వం సాయం అందించడానికి నిర్ణయించిం దన్నారు. ముఖ్యంగా రాజధాని ప్రాంతం మునిగిపోయిందనే ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు. తుళ్ళూరు తహసీల్దార్ సుజాత, యంపీడీఓ శివనారాయన, స్థానిక నాయకులు మూలపురి శ్రీనివాస రావు, దనేకుల వెంకట సుబ్బారావు, షేక్ మహబూబ్ సుభాని, పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

### పెదకాకాని సిఐ నారాయణస్వామి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండలంలో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసేవారు పోలీస్ వారి అనుమతి పొందాలని పెదకాకాని సీఐ నారాయణ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మండల ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగజేయకుండా మండప కమిటీ వారు ప్రతిరోజు ఇద్దరు వ్యక్తులు నగలు రాత్రి కాపలా ఉండే విధంగా అలాగే మండవం దగ్గర సీసీకెమెరాలను ఏర్పాటు, మండపం దగ్గర పూజా కార్యక్రమాలు జరిగేటప్పుడు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూసుకోవడం, మండపం దగ్గర వాహన పార్కింగ్ అలాగే మండపాల వద్ద పెద్ద పెద్ద శబ్దాలు వచ్చే విధంగా ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా కాకుండా సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవడం రాత్రి 10 గంటల తర్వాత ఉదయం 6 గంటలకు ముందు ఎలాంటి కార్యక్రమం మండపాల వద్ద నిర్వహించరాదుని నిమజ్జనం తేదీలు విగ్రహం ఏర్పాటు ప్రదేశాలు విమజ్జ ప్రదేశాలు పోలీసులు వారు సూచించిన విధంగా పాటించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని సీఐ నారాయణస్వామి తెలిపారు.

# నకిలీ పురుగు మందుల రాజధానిగా గుంటూరు ..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రముఖ కంపెనీ లోగోలు, డబ్బాలు, ఖాళీ కవర్లు తో పాటు గడువు ముగిసిన మందులను భారీ సంఖ్యలో విక్రయిస్తూ గతంలో పట్టుబడ్డారు. అధికారులు వాటిని సీజ్ చేశారు. నంద్యాల కేంద్రంగా బళ్లారి నుంచి గుంటూరు దాకా ఈ రాకెట్ నడుస్తున్నట్లు తెలుస్తోంది.. దీనిపై వ్యవసాయ శాఖ అధికారులకు పక్కా సమాచారం ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగి ఏమి చేయలేక నిన్న కుండి పోతున్నారు. గతంలో ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో.. విజిలెన్స్ అధికారులు అప్పట్లో పెద్ద చెరువు వద్ద ఒక ఆర్ఎంపీ వైద్యుని ఇంట్లో వీటిని తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఆ కేసు ఏమైందో ఇంతవరకు వివరాలు లేవు.

**గడువు ముగిసిన మందులు విక్రయం**

గుంటూరు కేంద్రంగా పలు పార్శిల్ కేంద్రాలు నకిలీ పురుగు మందులను చేరవేయటంలో అడ్డాలుగా మారాయి. వివిధ పార్శిల్ కార్యాలయాల్లో గడువు ముగిసిన మందులను తెచ్చి వాటితో ఈ మందులు తయారు చేస్తున్నారని తెలుస్తోంది.. నంద్యాల నుంచే ప్రముఖ కంపెనీలకు చెందిన ఖాళీ కవర్లను తెచ్చినట్లు కల్తీ మందుల వ్యాపారులు గతంలో పోలీసులకు చెప్పడం, విస్తు పోవాల్సి వస్తోంది. ఈ స్థావరంలో యూపీఎల్, బేయర్, మరికొన్ని ప్రముఖ కంపెనీల పేర్లతో నకిలీ ఎరువులను ఇప్పుడు కూడా తయారు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ట్రేసర్ - 75 ఎంఎల్, నెటీవో అనే పురుగు మందుల ఖాళీ కవర్లు, మందుతో నింపి రహస్యంగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో అధికారులు. ఇక్కడ ఇలాంటి సీసాలను సీజ్ చేసినా వాళ్ల మీద సీరియస్ యాక్షన్ లేకపోవడంతో మళ్లీ నకిలీలకు తెర లేపినట్లు తెలుస్తోంది.. కల్తీ ఎరువుల వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వారి లైసెన్సులు మాత్రం క్యాన్సిల్ ఎందుకు చేయటం లేదో అధికారులకే తెలియాలి. లైసెన్సులు రద్దు చేయకపోవడంతో. అక్రమార్కులు యదేచ్ఛగా చెలరేగిపోతున్నారు. దీంతో తాము ఎంతో ఖరీదు వెచ్చించి కొనుగోలు చేస్తున్న ప్రముఖ కంపెనీల పురుగుమందులు నకిలీవని తెలుసుకున్న రైతులు నిర్ఘాంతపోతున్నారు. తమ జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ నకిలీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నకిలీలు విస్తరిస్తోందిలా..** అసలు ఈ నకిలీ దందా సాగుతున్న తీరు పరిశీలిస్తే జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టుల వద్ద ఏదోవిధంగా మేనేజ్ జేసి ఇతర రాష్ట్రాల నుండి నకిలీ ఉత్పత్తుల ముడిపదార్థాలను ముందుగా జిల్లాలోకి చేర వేస్తున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. అయితే వివిధ పార్శిల్ కార్యాలయాల్లో గడువు ముగిసిన మందులను తెచ్చి వాటితో ఈ మందులు తయారు చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ తరువాత వాటిని తీసుకొచ్చి వివిధ ప్రముఖ కంపెనీల పేర్లతో ప్యాకింగ్ చేసి కొందరు డీలర్లకు ఆకర్షణీయమైన కమీషన్ ఆశచూపి వారి ద్వారా పెద్దఎత్తున విక్రయాలు సాగిస్తున్నారు. అందిన సమాచారం మేరకు ఇప్పటికే జిల్లాలో పలు మండలాల్లో ఆయా మందులు భారీ సంఖ్యలో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీని వెనుక కొంతమంది వ్యవసాయ శాఖ అధికారుల పాత్ర పై కూడా రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో ఇలాంటి నకిలీలను విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారే తప్ప వ్యవసాయాధికారులు మాత్రం వాటిని గుర్తించలేకపోవటం అనుమానాలకు తావిస్తోంది. అసలు ఒరిజినల్ కంపెనీ ఉత్పత్తులకు ఖచ్చితంగా బార్ కోడ్ ఉంటుంది. అయితే కొందరు డీలర్లు విక్రయించే ఉత్పత్తులకు బార్ కోడ్ పరిశీలించగా ఉండటంలేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక ప్రాంతమని కాకుండా మాచర్ల, తెనాలి, రేపల్లె, వినుకొండ, నకిరేకల్లు ప్రాంతాలు ఈ నకిలీలకు అడ్డాలుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న అక్రమార్కులు రాజకీయ పలుకుబడితో, అధికారుల అండదండలతో ఇలా నకిలీలను పెద్ద ఎత్తున తయారు చేస్తూ యథేచ్ఛగా విక్రయాలు చేస్తున్నారు.

**తీవ్రంగా నష్టపోతున్న రైతులు**

ఇక ఈ నకిలీ పురుగు మందుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వేలాది రూపాయాలు వెచ్చించి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ మందులు పిచికారీ చేసినా ఎలాంటి ఫలితం ఉండట్లేదని వాపోతున్నారు. జిల్లాలో ప్రధాన పంటలైన వరి, పత్తి, మిర్చి, కంది తదితర పంటల్లో గత ఏడాది నుంచి తెగుళ్ల ప్రభావం బాగా పెరుగుతోంది. ఈ ఏడాది కూడా పలు రకాల తెగుళ్లు పంటలకు సోకే అవకాశం ఉందని రైతులు గా భారా పడిపోతున్నారు. దీంతో రైతుల గుండెల్లో కుంపటి పెట్టినట్లు అవుతోంది. దీంతో ఇదే ఆదనుగా ఈ పరిస్థితిని సొమ్ము చేసుకునేందుకు నకిలీ,కల్తీ మందుల తయారీదారులు ఈ ఏడాది కూడా మళ్లీ సిద్ధమైనట్లు సమాచారం ఈ ఏడాది తక్కువగా పత్తి పంటను సాగు చేయగా గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత కొన్నేళ్లతో పోల్చితే గత ఏడాది పత్తిపంటపై గులాబీ పురుగు ప్రభావం అధికంగా ఉందని చెప్పొచ్చు. జిల్లాలో సుమారు 15 మండలాల వరకూ దీని ప్రభావం కనిపించింది.. పురుగు ఉధృతి తగ్గించటానికి రైతులు పురుగుమందులు వాడుతున్నా పెద్దగా ఫలితం ఉండకపోకపోవటంతో దిగుబడి తగ్గటం, గుడ్డిపత్తి గా మారటం జరిగి గత ఏడాది ధర లేక రైతులు పలు ఇక్కట్లు అనుభవించామని. పత్తి రైతులు వాపోతున్నారు. మరోవైపు మిర్చి పంట విస్తీర్ణం కూడా ఈ ఏడాది తక్కువగానే ఉండే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఉన్న పంటను కాపాడుకునేందుకు రైతులు వేలరూపాయల విలువ చేసే మందులు వాడతారు. దీంతో నకిలీ మందుల బ్రోకర్లు మార్కెట్లో విస్తృతంగా విక్రయాలు జరిపేందుకు ఇప్పటికే సరుకు సిద్ధం చేసుకొని ఉంటారని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**వ్యవసాయశాఖ అధికారుల వాదన.. ఇలా ఉంది**

అయితే వ్యవసాయ అధికారుల సహకారం వల్లనే ఈ కల్తీ,నకిలీల జోరు పెరిగిందనేది స్థానిక రైతుల ఆరోపణ.ఇక్కడి వ్యవసాయశాఖలో కింది స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ చూసీ చూడనట్లు వదిలేయటం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ అధికారుల సహకారం లేకుండా నకిలీల తయారీదారుల ఆటలు సాగవనే కుండబద్దలు కొడుతున్నారు. పైగా ఖరీఫ్ పంటలకు సంబంధించి పురుగుమందుల పిచికారీకి కీలకమైన సమయంలో వ్యవసాయ శాఖ ఉద్దేశ్యపూర్యకంగానే దాడులు తగ్గించిందని ఆరోపిస్తున్నారు. అయితే వ్యవసాయ అధికారులు మాత్రం తాము సమర్ధవంతంగానే పని చేస్తున్నామంటున్నారు. ఆ ప్రాంతపు వ్యవసాయ అధికారులతో కాకుండా అంతర్గత బృందాలతో తనిఖీలు చేయించడం, స్థానిక అధికారులను వారి డివిజన్లకు కాకుండా వేరే డివిజన్లకు కేటాయించడం వంటి చర్యలు తీసుకొని మరీ తనిఖీలు చేయిస్తున్నామని అంటున్నారు. అయితే తమ తనిఖీల్లో ఇటీవలికాంలో ఎక్కడా నకిలీలు పట్టుబడలేదని, ఎరువుల్లో కల్తీలు లేవని చెబుతున్నారు. తాము జరిపిన తనిఖీలకు సంబంధించి నివేదికలను ఉన్నతాధికారులకూ అందచేస్తామంటున్నారు.

## ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురుభక్తిని చాటుకున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** సెప్టెంబరు 5 గురుపూజోత్సవం సందర్భంగా పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గురువారం తన కార్యాలయం నందుతనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. తాను చదువుకున్న పెదవడ్లపూడి ఎటిపియం పాఠశాల మ్యాథ్స్ టీచర్ సెల్వరాజ్, సైన్స్ టీచర్ మహ్మద్ జక్రయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు గోలి శవరయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతాను ఈ స్థితికి రావడానికి గురువులే కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తాము చదువు చెప్పిన విద్యార్థి ఉన్నత స్థితికి ఎదగడం పై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్లకు మరమ్మత్తులు చేపిస్తున్న ఎమ్మెల్యే





**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ వరదల ప్రభావంతో నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేయిస్తున్నారు. మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా దెబ్బతిన్న మద్దూరు బ్రిడ్జి వద్ద రోడ్డును పరిశీలించి వెంటనే మరమత్తులు చేయించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. స్థానిక నాయకుల సహకారంతో రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రోడ్డు పనులు చేపించడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే చదలవాడ..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచే విషయంలో అర క్షణం కూడా ఆలోచించబోనని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు విజయవాడలో పలు ప్రాంతాల్లో గురువారం ఆయన పాలు, పండ్లు, వాటర్ బాటిల్స్ అందించారు. పలు ప్రాంతాలకు స్వయంగా ట్రాక్టర్ నడిపి సరుకులు తరలించారు. వరదలతో అవస్థలు పడుతున్న ప్రజలకు అండగా నిలిచే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.ప్రతి కుటుంబానికి అన్నగా తొడుంటానని డాక్టర్ చదలవాడ అన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన బాలకృష్ణారావు



**నూజండ్ల, మేజర్ న్యూస్ :** గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ జిల్లా ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన నూజెండ్ల మండలానికి చెందిన కన్నె బోయిన బాలకృష్ణ రావును పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, డీఈవో వెంకటేశ్వర్లు, నర్సరావుపేట ఎమ్మెల్యే అరవింద్ బాబు ఘనంగా సన్మానించి జిల్లా ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరై అవార్డు గ్రహీత బాలకృష్ణ రావును అభినందించి సత్కరించారు.

# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు






**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని సీతయ్య నగర్ "శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్ లో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినోత్సవం సందర్బంగా గురపూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవ ఆవశ్యకతను పాఠశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కావూరి సాయి కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ఆవులమంద బ్రహ్మయ్యలు తెలియజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు దేశ అభివృద్ధికి వెన్నుముక లాంటి వారని, భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దటంలో వారి సేవ ఎనలేనిదని కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తొలుత విద్యార్థులు ఉపాధ్యాయు లకు పండ్లు, స్వీట్లు ఇచ్చి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులను పాఠ శాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదిత`రులు పాల్గొన్నారు.

**లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో**

స్థానిక ఆర్టిసి డిపో ఎదురుగా ఉన్న లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు టీచర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవ.ఫా. ప్రసాద్ మరియు విశ్రాంత ఉపాధ్యాయులు మార్నేని జ్ఞాన సుందర్రావు లు హాజరయ్యారు. ఫాదర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశ అభివృద్ధికి వెన్నుముక లాంటి వారు, వీరు భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దటంలో వారి సేవ ఎనలేనిదని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ మార్నేని బాలసౌరయ్య నీలిమా దంపతులు విద్యార్థినీ విద్యార్థులకు నూతన వస్త్రాలను బహుకరించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు జ్ఞానసుందర్ రావు మరియు ఫా. ప్రసాద్ లను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి పంచిపెట్టారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టి వీర, లక్ష్మీ శైలజ, మేరీ, రాజేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిబార్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు సిబార్ దంత వైద్య కళాశాల,లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్టూడెంట్ కౌన్సిల్ . కళాశాల డీన్ డాక్టర్ ఎఎల్. కృష్ణ ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేస్తూ భవిష్యత్ తరాలను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రను వివరించారు. కళాశాల అభ్యున్నతికి ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మోహన్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయులు బోధనతో పాటు విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. తదనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్.ఆర్.ఐ. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎం శివ ప్రబోధ్, ప్రసంగిస్తూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రను వివరించారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల సలహాలతో, సహాయ సహకారాలతో జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమములో కళాశాల డీన్ డాక్టర్.ఎల్.కృష్ణ ప్రసాద్,కళాశాల డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మోహన్, గౌరవ అతిథి, జాతీయ దంత వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ .రేవతి, ప్రిన్సిపాల్ డాక్టర్.ఎవెంకట్ రమణారెడ్డి, వైస్ డీన్స్ డా.ఎమ్.ప్రకాష్, డా.బి.నగేష్, క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ డా.ఎవై.సమత, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావుపేట, రావిపాడురోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కళాశాల నందు గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజు సెప్టెంబర్ 5న ప్రతి సంవత్సరం ఈ వేడుకలను జరుపుకుంటారని చెప్పారు. సెలవుదినం కాదని, ఉత్సవం రోజని, పాఠశాలలు యధావిధిగా జరిగి, ఉపాధ్యాయులను సత్కరించు కుంటారని రోజున ఉపాధ్యాయులకు జాతీయ, రాష్ట్రీయ, జిల్లా స్థాయిలలో పురస్కారాలు, గౌరవ సత్కారాలు జరుగుతాయని, మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని, మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదని, అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నామని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి గురువు, 'ఆచార్యదేవోభవ' అంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కీర్తిస్తామని, మన తల్లిదండ్రుల కంటే గురువులకే మన గురించి ఎక్కువ తెలుసనడంలో ఎలాంటి సందేహం లేదని, మన తెలివితేటలు, ఆలోచనల గురించి గురువులకే పూర్తిగా తెలుస్తుందని, చదువు మీద శ్రద్ధ తగ్గినట్టనిపించినా, మనసు పక్కదారి పట్టినట్టు గుర్తించినా దండిస్తారు మరియు సరైన దారిలో నడిపిస్తారని, గౌరవనీయమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతో మంది జీవితాలను తీర్చిదిద్దుతోన్న గురువు లను గౌరవించేందుకే మనం ఏటా ఉపాధ్యాయుల దినోత్సవం - టీచర్స్ డే జరుపుకుంటామని, ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది, భారత రాష్ట్రపతిగా అత్యున్నత స్థానానికి చేరుకున్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా మనం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** స్థానిక టౌన్ హాల్ లో జిల్లా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పూజోత్సవ వేడుకలో 68 మంది ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు గురువారం సత్కరించారు. విద్యా విధానం రూపకల్పనలో రాధాకృష్ణన్ సేవలు వెలకట్టలేనివి: జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఉపాధ్యాయ వృత్తిలో కొలమానంగా నిలవడంతో పాటూ భారత దేశ విద్యా విధానాన్ని రూపొందించడంలో ఎనలేని సేవలు అందించడం వల్లే సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తనకు ఐదారేడు తరగతుల్లో విద్యాబుద్ధులు నేర్పించిన హరిబాబు అనే మాష్టారు కారణంగానే తాను ఈ స్థాయికి చేరగలి నానన్నారు. పిల్లలకు చదువుతో పాటూ జీవిత పాఠాలు నేర్పించాలని ఉపాధ్యాయవృత్తిలో కొనసాగటం గొప్ప విషయంగా అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఉపాధ్యాయ వృత్తికి కళంకం తెచ్చేలా ఎవరూ ప్రవరించొద్దని విజ్ఞప్తి చేశారు.

**యుగాలు మారినా గురువుపై గౌరవం తగ్గలేదు**

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువులను గౌరవించుకోవడం ఈనాటిది కాదని, యుగాలు మారుతున్నా గురువును గౌరవించుకోవడం కొనసాగుతోందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. గురువులంటే కేవలం విద్య నేర్పించే వారు కాదని, సమాజంలోని రుగ్మత లను రూపుమాపేవారన్నారు. చిన్న తనంలో తనకు లెక్కలు సరిగా రావు కాబట్టి సైన్స్ మీద దృష్టి పెట్టాలని ఓ ఉపాధ్యాయుడి సలహా వల్లే డాక్టర్ కాగలిగానన్నారు. సాంకేతికత పెరిగిన నేపథ్యంలో నేటి తరం ఉపాధ్యాయులు పిల్లల పుస్తకాల బరువు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా శివశక్తి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద ముంపు బాధితులకు అండగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ నిలిచింది. వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు సూచన మేరకు ఆయన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి సహకారంతో వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యములో విజయవాడ నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు ప్రతిరోజు స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. కష్టకాలంలో శివశక్తి ఫౌండేషన్ అండగా ఉంటుందని పలువురు అభినందిస్తుండగా వినుకొండ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో ఆయన నుంచి స్థానిక ఎమ్మెల్యే దంపతులు నీటిని అందించడంలో ముందుండేవారిని సరఫరాకు దశలవారీగా సహకార అందించడంతో వీరికి గతంలో నీళ్ల ఆంజనేయులుగా పేర్గడించారు. ప్రస్తుతం విజయవాడలో ట్యాంకర్ల ద్వారా మీటింగ్ సరఫరా చేస్తుండగా నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.

# పెను విపత్తును సమిష్టిగా ఎదుర్కొందాం..

## ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య మంత్రితో.. మాగులూరి భాను ప్రకాష్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** అమెరికా రాజధాని లో ఆంధ్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో ఎన్నారై టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీ కార్యకర్తలు, వందలాది మంది తెలుగు వారందరితో సమన్వయ కర్త మాగులూరి భాను ప్రకాష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుత విపత్తు ఎవరూ ఊహించనిది అని, మరో వారంలో ప్రజలకు అంటువ్యాధులు, మలేరియా జ్వరాలు లాంటి ఎన్నో ఆరోగ్య సంబంధిత సమస్యలు ప్రబలుతాయని వైద్య, ఆరోగ్య శాఖ విభాగాలు మందులు, ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని మంత్రిని అభ్యర్థిస్తూ తమ శక్తి మేరకు తమ ప్రాంతాల్లో, జిల్లాల్లో సాయం అందించటానికి ఎన్నారైలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గత 5 సంవత్సరాలుగా గత ప్రభుత్వం ఆరోగ్య శాఖలోని వేలాది కోట్ల అప్పును, పలు శాఖల్లో జరిగిన నిర్లక్షాన్ని వివరించారు. గత పాలనలో 5 ఏళ్లలో కనీసం ఓవర్ హెడ్ ట్యాంక్లు శుభ్రం చేయలేదని, బ్లీచింగ్ లేని ఆసుపత్రులు సైతం ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వ విజయానికి అండగా నిలిచిన, నిజాయితీగా పనిచేసిన కార్యకర్తల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ, ప్రస్తుత విపత్కర పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు, నాయకత్వంలో సమిష్టిగా అధిగమించి ముందుకెళ్తామని తెలిపారు.

# వరద ధాటికి ఛిద్రమైన రోడ్డు... రాకపోకలకు ఇక్కట్లు





**క్రోసూరు, మేజర్ న్యూస్ :** రెండ్రోజులు క్రితం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు రహదారులు ఛిద్రమైయ్యాయి. ముఖ్యంగా ఊటుకూరు సమీపంలోని కప్పలవాగు అప్రోచ్ రోడ్డు కోతకు గురవటం తో పాటు ఇప్పటికి అప్రోచ్ రోడ్డు పైన వరద నీరు ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో వాహనాలు రాకపోకలు నిలిచి పోయాయి. ఇదిలా ఉంటే పలు గ్రామాల్లోని కల్వర్ట్లు భారీగా కోతకు గురై మట్టి కొట్టుకుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.. ప్రమాదాలు చోటు చేసుకోక మునుపే నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నేత్రదానాన్ని ప్రతి ఒక్కరు పవిత్ర బాధ్యతగా స్వీకరించాలి : డాక్టర్ ఆదిత్య



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** నేత్రదానాన్ని ప్రతి ఒక్కరు పవిత్ర బాధ్యతగా స్వీకరించాలని చూపులేకపోతే చిమ్మ చీకట్లు అలుముకున్నట్లేనని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వీర్నాల ఆదిత్య అన్నారు. 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను గురువారం పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు అస్పత్రిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ కొన్ని వేల మంది కంటి చూపు లేక చీకటిలో ఉండిపోతున్నారని వారందరికీ వెలుగులు ప్రసాదించాలంటే మరణానంతరం ప్రతి ఒక్కరు నేత్రదానం చేసి కంటి చూపు ప్రసాదించాలని కోరారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. జన జనచైతన్య సమితి నిర్వాహకులు షేక్ లియాఖత్ ఆలీ మాట్లాడుతూ నేత్రదానం మనిషి మరణాంతరం మరో ఇద్దరికి చూపునిస్తుందని కేవలం కంటిలోని కార్నియా పురాణం మాత్రమే మరణాంతరం సేకరిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,ఆరోగ్య సిబ్బంది ధనలక్ష్మి , విజయ చైతన్య ,హాఫీజియ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో గురు పూజోత్సవం



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్నీ పాఠశాలలో గురువారం గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తమకు విద్యబుద్దులు నేర్పుతు ఉన్నతులుగా తీర్చి దిద్దుతున్న పాఠశాల ఉపాధ్యాయలను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ముందుగా గురువు సేవలను గుర్తు చేసుకుంటూ భక్తి పాటలు ఆలపించారు.

## అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని వెల్లటూరు గ్రామం ఎస్సీ కాలనీలో అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో మేడపల్లి సుధాకర్ కి బ్లడ్ సర్కులేషన్ కాక గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకువెళ్తే నెల రోజులు తర్వాత మోకాళ్ళ పైకి రెండు కాళ్లు తీసివేయడం జరిగింది. అరుంధతి సేవా సంఘం తరపున 50 కేజీల బియ్యం సరుకులు కందిపప్పు సబ్బులు సరుపులు కూరగాయలు ఇవ్వడం జరిగింది. సంఘం అధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మా కమిటీ సభ్యులు అందర్నీ కలుపుకొని గత 13 సంవత్సరాల నుండి ఎక్కడైనా ఇల్లు కాలిపోయిన, ఎలిమెంటరీ స్కూల్ పిల్లలకు పాలకలు పుస్తకాలు అంగన్వాడి స్కూల్ పిల్లలకు ప్లేట్లు ఇవ్వడం జరిగింది. ఈ సంఘం తరపున ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెక్రెటరీ కట్టెంపూడి బార్నా, జాయింట్ సెక్రెటరీ శిఖరామయ్య, తెగ్నేర్ గుంజరి పున్నయ్య,ముఖ్య సంఘ దారులు సికా కోటేశ్వరరావు,ధూపాటి బాబు మంద యేగయ్య, మన్నెం వెంకయ్య ,దొరడ్ల నరసయ్య, మన్నెం బుడ్డయ్య, ధూపాటి ఎర్రకోటయ్య, పత్రా పెదగాలయ, మేడపల్లి నాగేశ్వరరావు, పెద్దిటి ఇస్సాకు, దాసరి రాజేష్, మేడేపల్లి పెద్ద దావీదు, మేడేపల్లి నరసయ్య, మేడపల్లి సింహాద్రి, మేడపల్లి శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**ఈపూరు, మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకులు జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా శాఖా గ్రంథాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పూజారి జగన్మోహిని,గ్రంథాలయ నిర్వహకులు జి శ్రీనివాసరావులు పూలమాలను వేసి ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశాభివృద్ధికి వెన్నుముక లాంటి వారిని కొనియాడారు.వారు అకంటిత దీక్షతో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతారన్నారు. సమాజంలో గురువులకు ఎంతో సముచితమైన స్థానం ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు శతక పద్యాలు పోటీలను నిర్వహించి పూడితత్వాన్ని నేర్పించి, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి : ఎస్సై సతీష్




**మాచవరం, మేజర్ న్యూస్ :** వినాయక చవితి మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మాచవరం ఎస్సై సతీష్ నిర్వాహకులకు సూచించారు ఆయన మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిటీగా ఏర్పడి పోలీసులకు సమాచార ఇవ్వాలని కమిటీలో ఉన్న సభ్యుల యొక్క అందరి గుర్తింపు కార్డులను పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు అలాగే ఊరేగింపు సమయంలో కూడా ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫి వినియోగించుకోవాలన్నారు నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా మండపాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాచవరం ఎస్సై సతీష్ హెచ్చరించారు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## నిత్యావసర వస్తువుల వితరణ




**వినుకొండ, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవి మాధవరావు ఆధ్వర్యంలో దాతలు చింతలచెర్వు రాఘు వేంద్ర రావు, గోగులపాటి మౌనిక, మతుకుమల్లి ముర ళిధర్, పాలుట్ల కమలకు మారిల సహాయ సహకారములతో 5కుటుంబ ములకు బియ్యం, నూతన వస్త్ర బహుకరణ జరిగినది. తదనంతరం గురువారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు అయిన కాసులనాటి చిదంబర శర్మ , యడవల్లి సుబ్బయ్య శర్మ ఎస్.ఎస్. మల్లి ఖార్జున శాస్త్రి లకు ఘన సన్మానము జరిగినది. ఈ కార్యక్రమం లో లంకా రమణ మూర్తి, బి.పద్మ, చింతలపూడి భద్రయ్య, ధూళిపాళ్ళ నాగేశ్వరావు, అన్నా ప్రగడ వెంకటేశ్వర రావు, భువనగిరి సుబ్రహ్మణ్యం, ఎం.వి శర్మ, ఈశ్వర రావు, ధూళిపాళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి





**క్రోసూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని ఊటుకూరు, బయ్యవరం గ్రామాలలో సిపిఎం నాయకులు, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఆధ్వర్యంలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ రవిబాబు మాట్లాడుతూ గత 10 రోజులుగా కురుస్తున్న అకాలవర్షాలకు క్రోసూరు మండల పరిధిలో పత్తి పంట వేసి నష్టపోయిన రైతులు ప్రతి గ్రామంలో ఉన్నారని , వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో వారిని గుర్తించి ఎకరానికి 20వేల రూపాయలు నష్టపరిహారాన్ని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఆస్నా తుఫాన్ పేరుతో మరో రెండు రోజులు పాటు వర్షాలు చెబుతున్న నేపథ్యంలో పంటల విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, లేకుంటే రైతులు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ ప్రత్తి పంట వేసి రెండు నెలలు కావస్తున్నప్పటికీ , ఇంకా ఈక్రాప్ బుకింగ్ నమోదు పూర్తి కాలేదని , పంటవేసిన కౌలు రైతులను కూడా గుర్తించి , వారి పేరు మీదనే ఈక్రాప్ బుకింగ్ చేసి ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు వర్తింపజేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం క్రింద ఇస్తానన్న అన్నదాత సుఖీభవ 20,000/- లను ఇలాంటి కష్టకాలంలో అందించినట్టయితే రైతుకు ఎంతో చేయూతగా ఉంటుందని అన్నారు.పంటలు దెబ్బతిన్న రైతులు కూడా స్థానిక రైతు సేవా కేంద్రం అధికారుల దృష్టికి కూడా తీసుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు గంజి మాల మధుసూదన్ రావు, బండి మందిరం తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం..




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను తగ్గించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లను ఆశ్రయించే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని, పరిష్కరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల పిర్యాదులు అందిన వెంటనే ప్రతిస్పందించి తగు చర్యలు తీసుకోవాలని, వారికి సంబంధించిన కేసుల విచారణ సమయంలో తప్పనిసరిగా మహిళా పోలీస్ అధికారిని గాని సిబ్బంది గాని ఉండేటట్లుగా చూసుకోవాలని చెప్పారు. విచారణ దశలో వున్న కేసులను సాంకేతిక పరిజ్ఞాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి వేగవంతంగా దర్యాప్తుచేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ వేయాలన్నారు. కోర్టులో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత డిఎస్పీ, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు స్వయంగా పర్యవేక్షించుకోవాలని ఆయన వెల్లడించారు.

## వరద బాధితులకు అండగా తెలుగుదేశం పార్టీ చేయూత



**మాచవరం, మేజర్ న్యూస్ :** వరద బాధితులకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని మాజీ మాచవరం మండల కన్వీనర్, సీనియర్ టిడిపి నాయకులు యడ్లపల్లి రామారావు అన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా 3600 లీటర్ వాటర్ బాటిల్స్ ను స్థానిక తాసిల్దార్ క్షమారాణి కి అందజేశారు .వీటిని నరసరావుపేట పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపిణీ చేస్తామన్నారు అలాగే పలువురు ప్రభుత్వ ఉద్యోగులు సుమారు 3600 వాటర్ బాటిల్స్ 3000 కొవ్వొత్తులు 20వేల రూపాయల విలువ చేసే పలు రకాల బిస్కెట్లు తినిబండారాలను నరసరావుపేట కలెక్టర్ కార్యాలయానికి తాసిల్దార్ ద్వారా పంపిణీ చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాలపాటి మల్లయ్య, పుసులూరి రామయ్య, చిట్టిప్రోలు నరసింహారావు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు ఇన్చార్జి ఎంపీడీవో ప్రసాద్, లక్ష్మయ్య ఇంకా పలు ప్రభుత్వ శాఖల అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు వినాయక మట్టి విగ్రహాలనే ఉపయోగించాలి




**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించే సంస్కృతి సంప్రదాయాలను విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని జన చైతన్య సమితి కార్యాలయంలో గురువారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పంపిణీ చేసేందుకు మట్టి వినాయకుని ప్రతిమల తయారీని ప్రారంభించారు.ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన జరిగే వినాయక చవితిని మట్టితో తయారుచేసిన విగ్రహాలతో పూజలు చేయాలని కోరారు.జన చైతన్య సమితి నిర్వాహకులు అన్నవరపు స్టాలిన్ బాబు మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతిమను పూజించుటయే, సశాస్త్రీయమని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు ఏర్పాటు చేయడం వైదిక విరుద్ధంతో పాటుగా పర్యావరణానికి పెను ప్రమాదమన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నీటిలో కలపడం వలన వాటిపైన ఉన్న రోగకారక రసాయనాలు నీటితో కలిసి అటువంటి కలుషితమైన నీటిని తాగుతున్నటువంటి మనుషులతో పాటు, సమస్త జీవరాసులు వ్యాధులు పాలవుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, మట్టి ప్రతిమల తయారీ దారులు రమేష్ తదితరులు ఉన్నారు.

**మట్టి విగ్రహాల పంపిణీ**

ఈనెల 6 7 తేదీలలో మట్టి గణపతి విగ్రహాలను పంపించేనున్నట్లు జన చైతన్య సమితి ప్రతినిధులు తెలిపారు. తలపురుపల్లి సుబ్రహ్మణ్యేశ్వర మెడికల్ స్టోర్ ముందు ఈ ఎకరాల పంపిణీ జరుగుతుందని వివరించారు

# జైల్ సింగ్ కాలనీకి ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం : ఎమ్మెల్యే భాష్యం



350 వరద బాధిత కుటుంబాలకు 1500 రూపాయల విలువచేసే నిత్యావసర సరుకుల కిట్లను

పెదకూరపాడు, మేజర్ న్యూస్ : జైల్ సింగ్ కాలనీ సమీపంలో ఉన్న పంట పొలాల్లోని వరద నీరు కాలనీలోకి రానీయకుండా భవిష్యత్తులో ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అమరావతి మండలం ధరణికోటలోని జైల్ సింగ్ కాలనీలో వరదల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న 350 కుటుంబాలకు 1500 రూపాయల విలువచేసే నిత్యవసర సరుకుల కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అమరావతి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దండా నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చేందుకు టిడిపి నాయకులు ముందుకు రావడం అభినందనీయ మన్నారు. ఎంతోమంది ప్రజలు వరదల్లో చిక్కుకుని కనీసం తినడానికి నిత్యవసర సరుకులు కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజలకు సహాయం అందించేందుకు పుర్తిస్థాయిలో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వంతో పాటు పార్టీ నాయకులు కూడా వరద బాధితులకు సహాయాన్ని అందించేందుకు పెద్ద ఎత్తున ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికి పార్టీ నాయకులు అండగా ఉండాలని కోరారు.

## రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి: మునగోటి శ్రీనివాసరావు




పెదకూరపాడు, మేజర్ న్యూస్ : ఇటీవల కురిసిన వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు ఇరవై వేల రూపాయలు పరిహారం ఇచ్చితక్షణమే ఆదుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ ప్రధాన కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వర్షాల వల్ల పలనాడు జిల్లాలో మరియు పెద్దకూరపాడు నియోజకవర్గంలో దాదాపు పదివేల హెక్టార్లకు పైగా పంట నష్టం వాటిల్లిందని, ఎక్కువ భాగం పత్తి, కంది, తదితర పంటల్లో నష్టం జరిగిందని అన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటల సాగు చేస్తున్న రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు అని అన్నారు. ఎక్కువ శాతం ప్రైవేట్ వ్యక్తుల నుండి అప్పులు తెచ్చిపెట్టుబడులు పెట్టడం వల్ల అప్పులు ఊబిలోకి నెట్టబడుతున్నారని, కావున ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా రుణాలను పెంచి రైతులను ఆదుకోవాలని కోరారు. ముందే కౌలు చెల్లించి సాగు చేస్తున్న కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో పంటలను నష్టం అంచనా చేసి ఎకరాకు ఇరవై వేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెట్టుబడి సాయం గా అన్నదాత సుఖీభవ పేరుతో ప్రభుత్వం ఇస్తామన్న 20 వేల రూపాయలను కూడా వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.

# అంగన్‌వాడీలో పౌష్టికాహారోత్సవాలు



వినుకొండ, మేజర్ న్యూస్ : పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ వినుకొండ సిడిపిఓ అనురాధ ఆధ్వర్యంలో మండలంలోని నరగయపాలెం సెక్టార్ చీకటిగలపాలెం సచివా లయ పరిధిలోని చాట్రగడ్డ పాడు గ్రామంలో గురువారం పౌష్టి కాహార వాసోత్సవాలు జరుపు కున్నారు. సూపర్వైజర్ ఎం. నాగరాజు కుమారి, హెచ్ఎం వి.కేశవసూరి, ఏఎన్ఎం వి విజయలక్ష్మి అధ్యక్షత వహించి తల్లులకు పోషకాహారం గురించి వివరించి డెమో చేసి చూపారు. వెల్ బేబీ షో నిర్వహించి బి.వెంకట సురేంద్రరెడ్డికి బహుమతి అందించారు. గర్భవతులకు బాలింతలకు కిశోర బాలికలకు ఏఎన్ఎం హెచ్. బి రక్త పరీక్షలు చేశారు. అదేవిధంగా తల్లి పేరుతో ఒక మొక్క నటించడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పౌష్టికాహార మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జి.అనురాధ, వి. సంధ్యారాణి, ఎస్.శారద, యాని సువర్చల, జి. అంజలి, కే. కరీమున్, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌కు పెమ్మసాని ఫౌండేషన్ రూ. కోటి విరాళం

### సీఎంకు చెక్కును అందజేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



వరద ప్రభావిత ప్రాంతాల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న బాధితుల సహాయార్థం పెమ్మసాని ఫౌండేషన్ ముందుకు వచ్చింది. పెమ్మసాని ఫౌండేషన్ తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రూ. కోటి చెక్కును గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అందజేశారు. విజయవాడ కలెక్టరేట్ లో రివ్యూ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద కేంద్ర సహాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో సీఎం చంద్రబాబు నాయుడుకి ఆ చెక్కును పెమ్మసాని అందజేశారు.

# వరద బాధితుల సహాయ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు యువత

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విజయవాడ ముంపు బాధితుల సహాయ కార్యక్రమాల్లో పార్టీ ఏర్పాటు చేసిన రాపిడ్ రెస్పాన్స్ టీమ్ తో గుంటూరు నుండి జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ సభ్యులతో ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు నేతృత్వంలో వైఎస్ఆర్ కాలనీలోని చిట్టచివరి ప్రాంతాలలో సైతం వెళ్లి నిరంతర సహాయకార్యక్రమాలలో తెలుగుయువత పాల్గున్నారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ,యువనేత నారా లోకేష్, పల్లా శ్రీనివాస్ ఆదేశాలతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిరంతర పర్యవేక్షణలో గుంటూరు జిల్లా తెలుగుయువత సభ్యులకు విజయవాడలోని 45,46,47 డివిజన్లలో మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడు ఇన్‌చార్జి సమన్వయంతో మూడు డివిజన్ లకు సహాయ కార్యక్రమాల కోఆర్డినేటర్‌గా తమను నియమించారని 47లో ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులుతో సహాయక కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నామని పూర్తిగా ముంపు కంట్రోల్ లోకి వచ్చేదాకా ఇక్కడే ఉండి సహక కార్యక్రమంలో ప్రత్యక్షముగా పాల్గొంటామని మూడురోజులపాటు చేయనున్నామని తెలిపారు.

## ఘనంగా వట్టిచెరుకూరు ఎంపిపీ పుట్టినరోజు వేడుకలు



క్రోసూరు, మేజర్ న్యూస్ : వట్టిచెరుకూరు మండలం ఎంపిపి చిలక సుబ్బారావు గారు పుట్టినరోజు సందర్భంగా క్రోసూరులోని ఏఈఎల్‌సి చర్చి నందు కేకుకటింగ్ చేయడము జరిగింది. చుట్టుప్రక్కల చిలక కుటింబికులు పాల్గొన్నారు. వేల్పూరు చిలక రాంబాబు, లక్ష్మయ్య, గ్రందసిరి నుండి నాగేశ్వరరావు శివ,గంగయ్య మరికొందరు. అందుకూరు నుండి ప్రకాశం, విపర్ల నుండి కొందరు చిలకవారు క్రోసూరు చిలకవారు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిదముగా గుంటూరులో సత్తెనపల్లి లోని అనాధాశ్రమములో పిల్లలకు భోజనములు ఏర్పాటుచేసారు. అంతేకాకుండా చిలక వారి కుటుంబములో ఏ ఇబ్బంది వచ్చినా నేనుమికు తోడుగా ఉంటాను అని నాకుతెలిసిన వరకు ఎవరైనా నిజంగా పేదవారు అని తన వద్దకు వచ్చిన వారికి తనకు తోచిన సహాయము చేస్తున్నాను అని పుట్టినరోజు సందర్భంగా తెలియజేసినారు

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ సంధ్యారాణి



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆటో డ్రైవర్లు అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పట్టణ ఎస్సై ఎం సంధ్యారాణి పేర్కొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోఆటో డ్రైవర్లకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించి నారు. సరైన పత్రాలు లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఆటోలు నడిపే ఆటో డ్రైవర్ల పై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

**వాహనాల తనిఖీ 111 వాహనాల సీజ్**

పట్టణ పరిధిలోని సరైన పత్రాలు లేని వాహనాలు, సైలెన్సర్లు లేని వాహనాలు, మైనర్లు నడిపే వాహనాలు, ప్రమాదకర డ్రైవింగ్ చేసే వాహనాలు, స్నేక్ డ్రైవింగ్ వాహనాలు నడిపే వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు. దీనిలో భాగంగా 144 వాహనాలను తనిఖీ చేసి వాటిలో 111 వాహనాలను సీజ్ చేశారు. ఈ సీజ్ చేసిన వాహనాలలో సరైన పత్రాలు లేని వారికి, హెల్మెట్ ధరించని వారిపై రూ. 16,885/- ల చలాన్లు విధించి తరువాత సదరు వాహనాలను వారికి అప్పగించడమైనది. మైనర్లకు వాహనాలు అప్పగించిన తల్లిదండ్రులపై, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై రోడ్లపై ప్రమాదకరంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి పట్టణ పోలీస్ వారు తెలిపినారు.

# నందిగం సురేష్ అరెస్ట్ అక్రమం

- దళిత నేతల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వం.
- వరద వైఫల్యాన్ని డైవర్ట్ చేయడానికేనా?
- పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకా జైపాల్

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి కేసులో ఎలాంటి ఆధారాలు లేకపోయినా అక్రమంగా, చట్ట విరుద్ధంగా దళిత సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ సురేష్ అరెస్టు చేయటం దారుణమని, అన్యాయమని పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. నందిగం సురేష్ ను అరెస్టు చేసి స్టేషన్ కి తరలించడం పట్ల జైపాల్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం దళిత సామాజిక వర్గాలనే నేతలపై అమానుష చర్యలకు పాల్పడుతోందని పేర్కొన్నారు. తప్పుడు కేసులో వైఎస్ఆర్సిపి నేతలను ఇరికించి, వేధించడం సరైన కాదని ,నందిగం సురేష్ ని వెంటనే విడుదల చేయాలని జైపాల్ డిమాండ్ చేశారు. విజయవాడలో వరద వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే అందుకే కూటమి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని అన్నారు.

# విఘ్నేశ్వరుడు రాష్ట్ర ప్రజలను సుభిక్షంగా చూడాలి

### తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



విగ్నలకు అధిపతి అయిన గణపతి దేవుడు రాష్ట్ర ప్రజలందరిని సుభిక్షంగా చూడాలని పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులకు గిట్టుబాటు ధర వచ్చి కార్మిక, కర్షక ,వ్యాపార, ఉద్యోగ వర్గాలు అందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యంతో ఉండేలా చూడాలని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఈరోజు గుంటూరు గొలుసుకొండలరావు నగర్ 1వ లైన్లో నూతనంగా నిర్మించిన శ్రీ వినాయకస్వామి వారి విగ్రహ నూతన ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ గారు ముఖ్య అతిధిగా పాల్గొని అన్నదనాన్న కార్యక్రమంలో అన్నం వండించారు . అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాన్లు, వరదలు లేకుండ కరువు, కాటకాలు రాకుండా న విగ్నేశ్వరుడు కాపాడాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు. ప్రతీ పూజ మెదట గణపతి పూజతో ప్రారంభం అవుతుంది అని విగ్నలకు అధిపతి అయిన విగ్నేశ్వరుడు గౌరీశంకర్లకు ప్రియమైన పుత్రుడని తూర్పు ఎమ్మెల్యే మొహ మ్మద్ నసీర్ అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ సజీలా జనసేన 11 డివిజన్ అధ్యక్షులు అనిల్, జమీర్, ఉస్మాన్, అల్లం బాజీ,మల్లికా,జాగర్లమూడి శ్రీనివాస్, వంగర ఏడుకొండలు, కోటా పిచ్చిరెడ్డి, గుప్తా, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష మంచినీటి బాటిళ్లు అందజేసిన మన్నవ

## ప్రతిఒక్కరూ మానవత్వంతో స్పందించి బాధితులను ఆదుకోవాలి పిలుపు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. రాష్ట్ర ప్రజలకు కష్టం వచ్చిన ప్రతిసారి చేయూత అందించడంలో ముందుండే మోహనకృష్ణ... తన మన్నవ మోహన కృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక లక్ష మంచినీటి బాటిళ్లను వరద బాధితులకు అందజేశారు. కృష్ణమ్మ ఉగ్ర వరదలో చిక్కుకుని గత నాలుగు రోజులుగా ఇబ్బందిపడుతున్న బాధితులను రక్షించేందుకు ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డుతోందని... వరద బాధితులు అధైర్యపడొద్దని, అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని మోహనకృష్ణ భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా కేబినెట్ మంత్రులంతా వరద బాధితులని ఆదుకునేందుకు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని చివరి బాధితుడికి సాయం అందించేడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విజయవాడ ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితులు చూస్తుంటే గుండే తరుక్కుపోతుందని, ఇటువంటి సమయంలో ప్రతిఒక్కరూ మానవత్వంతో బాధితులకు అండగా నిలవాలని మోహనకృష్ణ పిలుపునిచ్చారు.

## ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలో సంభవించిన అకాల వరదల కారణంగా సర్వసం కోల్పోయిన ప్రజలకు అండగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేసి ప్రజలకు అండగా నిలిచిందని, ఇందులో భాగంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వం తరపున వరద బాధితులను ఆదుకోవటానికి నిత్యావసర సరుకులు పంపిణి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.గురువారం ముత్యాల రెడ్డి నగర్, సుగాలి కాలనీ,గౌతమి నగర్, అంబేద్కర్ నగర్ లో వరదల ధాటికి నష్టపోయిన సుమారు 272 గృహాలకు బియ్యం,పామాయిల్,ఉల్లిపాయలు,బంగాళదుంపలు,పంచదార, కందిపప్పులను ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాస్, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరావుతో కలిసి నిత్యావసర సరుకుల కిట్లను ఎమ్మెల్యే పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో జమ్ముల వీరాంజనేయులు, మూల్పూరి పేరయ్య, నెల్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## కంతేరు తాడికొండ రహదారిని పరిశీలించిన అధికారులు



**తాడికొండ మేజర్ న్యూస్** కంతేరు నుండి తాడికొండ వెళ్లే రహదారి అధికంగా పడిన వర్షాల వలన కోతకు గురై రాకపోకలు లేకుండా అయిపోయింది అందువలన శ్రావణ్ కుమార్ గారి సహకారంతో ఆర్ అండ్ బి ఎస్ సి శ్రీనివాస మూర్తి ఈఈ సమర్పణ రావులను ఇన్స్పెక్షన్ పిలిపించి రోడ్డు త్వరితగతిన సరిచేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా సరి చేయవలసినదిగా వాసిరెడ్డి జయరామయ్య గారు అధికారులకు సూచించినారు ఈ కార్యక్రమంలో బండ్ల కోటేశ్వరరావు చిన జయరామయ్య పాల్ బాబు బ్రహ్మనాయుడు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సహాయక చర్యల్లో పెమ్మసాని ఫౌండేషన్




**గుంటూరు జిల్లా. నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పెమ్మసాని ఫౌండేషన్ నిర్వాహకులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. నిర్విరామంగా వరద బాధితులకు చేయూతనిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు తాజాగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టారు. తాడికొండ నియోజకవర్గంలోని రాయపూడి మండలం, పెదలంకలో 250 కుటుంబాలకు చెందిన వెయ్యి మందికి రగ్గులను గురువారం పంపిణీ చేశారు. అదే విధంగా అన్నవరపు లంకలో 250 వాటర్ క్యాన్లు, కొత్తూరు లంకలో 300 వాటర్ క్యాన్లు కలిపి గడిచిన 2 రోజుల్లో 7 వేల వాటర్ బాటిల్స్ అందించారు. కొల్లిపర మండలం లంక గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు నిత్యం మంచినీటి సరఫరా చేస్తున్నారు.

# ఇష్టారాజ్యంగా ఇసుక మట్టి తవ్వకంతో నష్టం



**తెనాలి రూరల్ న్యూస్ :** ప్రకృతి విపత్తు వల్ల భారీ పంట నష్టం వాటిల్లినదని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలైన కొల్లిపర మండలంలోని అత్తలూరు వారి పాలెం, వల్లభాపురం, ముల్లంగి ,కొల్లిపర, హనుమాన్ పాలెం, పాతబమ్మవానిపాలెం గ్రామాల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి గురువారం పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాలలో బ్యారేజీలు ,డ్యామ్ ల నిర్వహణ పట్టించుకోలేదన్నారు. ఇష్టారాజ్యంగా ఇసుక మట్టి అక్రమ తవ్వకాలు వలన అపార నష్టం సంభవించిందన్నారు. ఈ సందర్భంగా వరద ముంపుకు గురైన అరటి, పసుపు ,నిమ్మ కంద పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వరద వల్ల తలెత్తిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖలైన వ్యవసాయం ఇరిగేషన్ డ్రెయినేజీ శాఖ అధికారులతో మాట్లాడుతూ పంట నష్టం పై తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రాఫ్ట్ బుకింగ్ పంట బీమా ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు.

# వరద బాధితులకు సతీష్ చేయూత



**గుంటూరు,మేజర్ న్యూస్ :** గుంటూరు కు చెందిన ప్రముఖ వ్యాపారవేత కూర్నాల హరి వెంకట సతీష్ ఆధ్వర్యంలో విజయవాడ లోని వరద బాధితులకు ఐదు లక్షల విలువచేసే నిత్యవసరుకులు మరియు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలోని బస్టాండ్ సమీపంలో గల సిటీ మార్కెట్ వద్ద నుండి విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఏర్పాటు చేసిన కార్లులాను బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర జండా ఊపి ప్రారంభించారు. వనమా నరేంద్ర, మరియు కూర్నాల సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న సహాయంతో పాటు తమ వంతు సహాయార్థం బాధితులకు అండగా నిలవడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సతీష్ సతీమణి కూర్నాల ఉమాదేవి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# దాతలు ముందుకు రావటం హర్షదాయకం

## గుంటూరు పశ్చిమ- ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** విజయవాడ వరద ప్రభావిత ప్రాంత వాసుల సహాయార్థం మౌర్య ఫంక్షన్ హాల్ వద్ద గుంటూరు హెటల్స్ అసోసియేషన్ (హెటల్స్ అండ్ అలైడ్ ఇన్స్టిట్యూషన్ వెల్ఫేర్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిత్యవసర పంపిణీ వాహానాలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి పంపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడూతూ... ఆపద సమయంలో వరద బాధితులను ఆదుకునేందుకు వివిధ రంగాల వారు, ప్రజలు ముందుకు రావటం హర్షణీయమని, వారిని అభినందిస్తునట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ప్రజలు కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి,వారికి తోచిన విధముగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు పంపాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్,మౌర్య సుబ్రహ్మణ్యం,యనమదల సాంబశివరావు, పొనకళ్ల సుబ్రహ్మణ్యం,సింగంశెట్టి వీరయ్య, నున్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ మృతి



**పొన్నూరు మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన బిజెపి నాయకుడు గుంటూరు జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ అనారోగ్య కారణంగా గురువారం మృతి చెందారు. పాత పొన్నూరు నివాసి అయిన దాసరి రమేష్ బిజెపి పార్టీలో కీలక నాయకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. బిజెపి పార్టీకి వినూత్నంగా ప్రచారం చేయటంలో వేషధారణలో తనదైన శైలిలో ఆయన కుచాటి మరొకరు లేరు. పలువురు బిజెపి ఇతర పార్టీల నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు.

## పొన్నూరులో జువెలరీ షాప్ లో భారీ చోరీ





**పొన్నూరు మేజర్ న్యూస్:** దర్జాగా దొరబాబులాగా ఖరీదైన ఫార్చునరీ కారులో వచ్చి జ్యువెలరీ షాపులో సుమారు రూ 40 లక్షల విలువచేసే వెండి, బంగారు ఆభరణాలతో పాటు, 30 వేల నగదు దోచుకుపోయిన సంఘటన గురువారం తెల్లవారుజామున పొన్నూరులో జరిగింది. జ్యువెలరీ షాపు నిర్వాహకుడు అబ్దుల్ సలీం తెలియజేసిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున స్థానిక తోటమ్మ తల్లి గుడి ఎదురు ఉన్న జువెలరీ షాపులో గుర్తు తెలియని దుండగులు కొందరు ఫార్చునరీ కారులో వచ్చి షాపు తాళాలు పలుగుతో పగలగొట్టారు. లోనికి ప్రవే ప్రవేశించి షాపులో ఉన్న 38 కేజీల వెండి వస్తువులు, 20 గ్రాముల బంగారు ఆభరణాలు, 30 వేలు నగదు అపహరించారు. కూతవేటు దూరంలో ఉన్న పట్టణ పోలీసులకు స్థానికులు సమాచారం అందించినప్పటికీ సంఘటన స్థలానికి చేరుకోలేకపోయారు. ఇదే సమయంలో షరాఫ్ బజార్లో కేజీఎన్ యూత్ సభ్యులు వినాయకుని మండపం ఏర్పాటు పనులు చేస్తున్నారు. అయితే తోటమ్మ గుడి వద్ద కారు ఆపి కొందరు ఉండగా అనుమానంతో తోటమ్మ గుడి వద్దకు చేరుకున్నారు.. అక్కడి నుండి తోటమ్మ గుడి వద్దకు యువకులు చేరుకునేసరికి గమనించిన దుండగులు దొంగిలించిన సొమ్ముతో కారులో పరారు అయ్యారు. అక్కడికి వచ్చిన యూత్ సభ్యుల కారు మీదకు రావడానికి ప్రయత్నించి విఫలయత్నం చెందారు. అయితే చోరీకి పాల్పడిన ఒక దుండగుడు కారు ఎక్కలేకపోయాడు. షరాబజార్ నుంచి వచ్చిన యువకులను చూసి పరుగులు తీశాడు. దీంతో యువకులు ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పరుగులు తీసి దుండగుడిని వెంటాడి పట్టుకున్నారు. దుండగుడిని దేహశుద్ధి చేసి స్థానిక పట్టణ పోలీసులకు అప్పగించారు. ఈ చోరీకి పాల్పడిన వైనం జ్యువెలరీ షాపులో ఉన్న సీసీ ఫుటేజీ ద్వారా దుండగులను పోలీసులు పసిగట్టారు. స్థానిక జువెలరీ షాపు నిర్వాహకులు పట్టణ పోలీసులు చేసిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు గుంటూరు నుంచి వేలిముద్ర నిపుణులను రప్పించి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా లాయర్ గారా అన్నమ్మ వర్ధంతి వేడుకలు..





**నేటిదినపత్రిక సూర్య, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** పిడుగురాళ్ళ లో ప్రముఖ లాయర్ గా పేరుగాంచిన కీ.శే గారా అన్నమ్మ మూడవ వర్ధంతి వేడుకలను ఆమె భర్త చెన్నయ్య, కుమారుడు వివేక్ రాజ్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల శివారులోని దీనమ్మ రూరల్ సొసైటీ అనాధ పిల్లల ఆశ్రమం, మాచవరం లోని సెయింట్ జాన్స్ ఆశ్రమంలో, సత్తెనపల్లి లోని పరివర్తన వికలాంగుల పాఠశాలలో, గుంటూరు లోని బహుజన మహాసభ అనాధ ఆశ్రమంలోని స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, నిత్యావసర సరుకులు, బియ్యం బస్తాలను ఆమె జ్ఞాపకార్థం అందించారు. వర్ధంతిని పురస్కరించుకొని చర్చ్ ఫాదర్స్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్స్ ను పంచి పెట్టారు.

## బురద జల్లడం కాదు సహాయం చేయండి

### మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** వైసిపి ఫ్లోర్ లీడర్, మాజీ ముఖ్యమంత్రి జగన్ వరద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సహాయక చర్యలపై బురద జల్లడం మానుకొని సహాయక చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం అరండల్ పేట లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాడొక్కా మాణిక్య వర ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు 74 ఏళ్ల వయసులో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయక చర్యలు స్వయంగా చేస్తూ ఆహర్నిశలు కృషి చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆయన పై విమర్శలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. సమావేశంలో జనసేన నాయకులు పాలకాయల వెంకట్, బీసీ నాయకులు కోటిపల్లి వంశీ యాదవ్ పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్ లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు..

**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్:** పట్టణం లోని భాష్యం స్కూల్ లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈశ్వర్ ఆధ్వర్యంలో డ్యాన్స్ మాస్టర్ ఖాసిం సైదా కు ఘన సత్కారం చేసి బహుమతి అందజేశారు . ఈ కార్య క్రమం లో ఖాసిం మాట్లాడుతూ టీచర్స్ డే సందర్భ ంగా నాకు ఈ సత్కారం చాలా ఆనందం గా ఉంది అని నాకు సన్మానం చేసిన ప్రిన్సిపల్ ఈశ్వర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ ఈశ్వర్, హెచ్ ఎం లక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

